# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 19 నవంబరు, 2025 | పేజీలు : 08


## పొగమంచు.. అవసరమైతేనే ప్రయాణం



**ప్రజాపక్షం/ములుగుః** శీతాకాలం ప్రారంభంతో ములుగు జిల్లాలో రాత్రి, తెల్లవారుజామున తీవ్రమైన పొగ మంచు ఏర్పడుతుంది. దీనివలన రహదారులపై దర్శన మార్గం 10...20 మీటర్లకే పరిమితమవుతూ వాహనాలు ఒకదానికొకటి చూడకముందే ఢీకొనే సంఘటనలు పెరగుతున్నాయి. కొంత మంది తమ వాహనాలను ప్రధాన రహదారులపై లైట్లు లేదా రిఫ్లెక్టివ్ గుర్తులు లేకుండా పార్క్ చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇపోలీసులు చేపడుతున్న చర్యలతో పాటు ప్రజల సహకారం అత్యంత కీలకమని, ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చునని, శీతాకాలం మొత్తం ఈ సూచనలు ఖచ్చితంగా పాటించాలని అందరికి విజ్ఞప్తి చేశారు.

## కమ్యూనిస్టు పార్టీలు ఏకమైతేనే సమసమాజం

### సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** పేద,బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాడేది ఎర్రజెండానని.. కమ్యూనిస్టులంత పార్టీలకు అతీతంగా ఏకమైతే వారిని అడ్డుకునేవారుండరని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ఎర్ర జెండ పార్టీలే ప్రజాస్వామ్యంలో ప్రధానమన్నారు.డిసెంబర్26న ఖమ్మం జిల్లాలో చేపట్టనున్న శతజయంతి ఉత్సవాల సందర్భం గా నిర్వహిస్తున్న పాదయాత్ర సిద్దిపేట జిల్లా కేంద్రానికి చేరుకుంది. సిపిఐ జిల్లా కార్యదర్శి మందపవన్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు చాడ వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, ప్రచారజాత బృందానికి ఘనస్వాగతం పలికి సన్మానించారు.చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ సిపిఐ ఏర్పడిన తొలినాళ్లలో కార్మిక వర్గం కోసం ఏఐటియుసి ఏర్పాటు చేసి ఏన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించుకున్నట్లు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలన్ని ఏకం కావాలని అప్పుడు సమసమాజం వస్తుందన్నారు. ఇదిలా ఉండగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వేములవాడ కమాన్ నుండి సిపిఐ ప్రచారజాతనేతలు పాత బస్టాండ్ అంబేద్కర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతలం పలికి సన్మానించారు.ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కలవేణి శంకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మరికంఠరెడ్డి, సహాయ కార్యదర్శి రెహమాన్, లక్ష్మి నారాయణ, కనుకుంట్ల శంకర్, గడిపే మల్లేశం. కిష్టపురం లక్ష్మ ణ్, అందే శ్రీనివాస్, సత్యనారాయణ, కొమ్ముల భాస్కర్, జెర్రిపోతుల జనార్దన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

### పేదరికం ఉన్నంత వరకు సిపిఐ ఉంటుంది

**హుస్నాబాద్ :** దేశంలో పేదరికం ఉన్నంత వరకు సిపిఐ ఉంటుందని సిపి ఐ నాయకులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి టి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 15న చాడ వెంకటరెడ్డి అధ్వర్యంలో జోడేఘాట్‌నుండి ప్రారంభమైన ప్రచార జాత మంగళవారం హుస్నాబాద్‌కుచేరుకుంది.హుస్నాబాద్‌లో అనభేరి విగ్రహం నుండి బైక్ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. నాయకులు మాట్లాడుతూ నేడు దేశంలో 6లక్షల మంది బాల కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. సిపిఐ నాయకులు కళవేణి శంకర్, జిల్లా కార్యదర్శి మంద పవన్, సహాయ కార్యదర్శి గడిపేమల్లేశ్, నాయకులుజాగీరుసత్యనారయణ, కనుకుట్ల శంకర్, జనగాం రాజ్‌కుమార్, మహిళ జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, కార్యదర్శి పిల్లి రజని,లక్ష్మ న్ సంపత్, జేరిపోతుల జనార్ధన్ ఉన్నారు.

గైర్హాజరైన వారిపై కలెక్టర్ మండిపాటు

## ఒకరోజు వేతనం కట్



### అహ్మదీపూర్ ఆరోగ్యకేంద్రంలో తనిఖీ

### కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ మండలం అహ్మదీపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హైమావతి సందర్శించారు. సమయం ఉదయం 9.34 నిముషాలు అయిన కూడా ఎచ్ఈఓ సత్యనారాయణ రెడ్డి, ఆయమ్మ తప్ప మెడికల్ ఆఫీసర్ తో సహా మిగిలిన సిబ్బంది గైర్హాజరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు పట్టిక పరిశీలించి గైర్హాజరు అయిన వారి ఒక రోజు వేతనాన్ని కట్ చేయాలని, సమయానికి రాకుండా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ ను ఆదేశించారు.

## మత్స్యకారుల వృద్ధికి కృషి



### మాజీ మంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని అశ్వరావుపల్లి రిజర్వాయర్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చెరువులో చేప పిల్లలను వదిలిపెట్టారు. కడియం మాట్లాడుతూ ఘనపూర్, ధర్మసాగర్ మాదిరిగా సహకార సంఘం సభ్యులే చేపలను పట్టి అమ్మడం ద్వారా ఆర్థికంగా బలపడవచ్చన్నారు.

## డబుల్ సిసి రోడ్డు వేయాల్సిందే : సిపిఐ




**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అతి ప్రధానమైన కంకర బోడ్ కు సిసి రోడ్ వెంటనే నిర్మించాలని కోరుతూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాసిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వి అజయ్ సారధి రెడ్డి మాట్లాడారు. కంకర బోర్డ్ 21 22 35 వార్డులకు ప్రధాన రోడ్డు అయిన కంకర బోడ్‌కు డబుల్ సిసి రోడ్ వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. కంకర బోడ్ లో ప్రమాదకరంగా ఉన్న నిరుపయోగంగా ఉన్న పంప్ హౌస్ ను తొలగించి రోడ్డును విస్తరించి డబుల్ సిసి రోడ్డు వేయాలి అన్నారు. వేలాదిమంది నిత్యం ఈ ప్రాంతం నుంచే నడుస్తుంటారని, పాఠశాలలు, కళాశాలలు, రైతు ల సహకార కేంద్రం, మసీద్ మరియు వెంకటేశ్వర్ల స్వామి గుడి తదితక ముఖ్యమైన స్థలాలు ఈ ప్రాంతంలో ఉన్న నేపథ్యంలో సిసి రోడ్‌నిర్మించాలని అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్య ంగా ఈ ప్రాంతంలో ఉన్న మున్సిపల్ క్వార్టర్స్ ను అభివృద్ధి లోకి తెచ్చి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలన్నారు. టెలిఫోన్ క్వార్టర్స్ కూడా నిరుపయోగంగా ఈ ప్రాంతంలోనే ఉన్నాయని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ వారి నిధులను కేటాయించి ఈ ప్రాంతంలో రోడ్డు ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు. స్థానికులు కొండపల్లి పాపారావు, పుల్లఖండం రమేష్, కొండ్ల వెంకటేశ్వర్లు, షమీమ్, రవి, హరీష్, ముక్తార్ పాషా, తిలక్, నాగుల కొమరయ్య, బాబా, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, మెతుకు కుమార్, తోట రమేష్ ,నునావత్ బాలు, ఓం ప్రకాష్, బల్లెం శ్రీకాంత్, భువనగిరి పుష్పయ్య, మల్లికార్జున్, వద్ది చరణ్, రామయ్య పాల్గొన్నారు.

# 19న జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో తరలి రావాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** 19న జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో తరలి రావాలని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పిలుపునిచ్చారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట లో కరపత్రాల ఆవిష్కరించారు. అనంతరం రాజమౌళి మాట్లాడుతూ భీమిరెడ్డి నరసింహారెడ్డి పార్లమెంట్ సభ్యులుగా, కమ్యూనిస్టు నాయకునిగా పోరాడి సాధించిన మహత్తర పోరాట ఫలితం శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువని, ఈ కాల్వకు ఆయన పేరును నామకరణం చేయాలని డిమాండ్ చేశారు .హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై బిఎన్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని, సూర్యాపేటకు బిఎన్ జిల్లాగా పెట్టాలన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవయోధులను సగర్వంగా గౌరవించడం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని అందించాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం , జిల్లా కమిటీ సభ్యులు అనుమాల రమేష్, మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, కొత్తకొండ నర్సయ్య, రైతు పోలబోయిన కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



**ప్రజాపక్షం/నల్లబెల్లి (నర్సంపేట) :** స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన బూత్ అధ్యక్షుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భాంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని అధిక స్థానాల్లో గెలిచే విదంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల గురించి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి , నాగిరెడ్డి రాజిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు ఈర్ల నాగరాజు, గుగులోతు తిరుపతి , మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి , గుర్రపు నరేష్ , సింగిరెడ్డి యాదగిరి, భూక్యా మైభూ , మండల కార్యదర్శులు మర్రి నాగరాజు ,బూర కృష్ణ, పున్నం కృష్ణమూర్తి, కోశాధికారి మురికి మనోహర్ తో పాటు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# పుస్తకాలు చదవడం దినచర్యగా అలవాటు చేసుకోవాలి..

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** చరిత్రకు సజీవ సాక్ష్యాలు గ్రంథాలయాలు అని, విజ్ఞానానికి నిలయాలుగా గ్రంథాలయాలు నిలుస్తాయని గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు కొనియాడారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు లైబ్రరీ ది హాట్ ఆఫ్ నాలెడ్జ్ అనే అంశం పైన వ్యాసరచన పోటీ, గ్రంథాలయం అనే అంశం పైన చిత్ర లేఖన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని, గ్రంథాలయాలోని పుస్తకాలు జీవితే జీవితంలో పాఠాలు నేర్పిస్తాయని అన్నారు. ఇవి విజ్ఞానబండాగారాలని ప్రతి విషయాన్ని పుస్తకాలలో చదివి తెలుసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. పుస్తక పఠనం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని విద్యార్థులు చిన్నతనం నుండే గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదవడం పత్రికలు చదవడం దినచర్యగా అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ సమ్మయ్య, పుస్తక ప్రియులు శివరాజు, ఉపా ధ్యాయులు గురుదత్త, స్రవంతి గ్రంథాలయ సిబ్బంది చంద్రమౌళి శారద పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/ములుగు:** ఇందిరాగాంధీ మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ చేయడానికి రంగం సిద్ధమైంది. బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రెండేసి చీరలను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం గోదాంకు చీరలు చేరుకున్నాయి. చీరల డిజైన్లను చేనేత శాఖ ఆధ్వర్యంలో టెస్కో రూపొందించింది. ఇందిరమ్మ చీరలను మంగళవారం ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. నాణ్యమైన చీరలను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. స్వశక్తి మహిళలకు ఏడాదికి రెండు చీరలు ఇచ్చే విధంగా వస్త్ర పరిశ్రమకే ప్రభుత్వం ఎక్కువ ఆర్డర్ ఇచ్చింది. నేతన్నలకు ప్రభుత్వం అందిస్తున్న వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు ఉపాధి భరోసానిస్తాయి. గతంలో జీవనోపాధి కోసం పక్క రాష్ట్రాలకు



వెళ్ళి అనేక మంది కార్మికులు ఇప్పుడు గ్రామాల్లోని చేతి వృత్తుల్లో నిమగ్నమయ్యారు. దీనితో వస్త్ర పరిశ్రమలో మర మగ్గాల చప్పులు మొదలయ్యాయి. నేతన్నలకు చేతి నిండా పని దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్ కుమార్, పడిదల హనుమంతు, పోలబోయిన గోపాల్, గంపల శివకుమార్, ఎల్లయ్య, సర్వ సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన

## మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి

**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని ధర్మరావుపేట గ్రామ పంచాయతీని ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అద్వైత మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె జిపి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్సగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరు రిజిస్టర్లు సంతకాలు పెట్టి తప్పకుండా పనులు చేయాలని అన్నారు. ఎవరైనా విధులకు రానట్లయితే వేతనంలో కోత విధిస్తామని హెచ్చరించారు. గ్రామంలో సానిటేషన్ బాగుందని వర్కర్స్‌ను, గ్రామ పంచాయతీ కార్యదర్శిని అభినందించారు. ముఖ్యంగా క్రిమిటోరియం మొన్న వారం రోజులు కురిసిన తుఫాన్ వలన క్రిమిటోరియమ్‌లో చెత్త పేరుకుపోవడం జరిగింది. ఈ చెత్తను ఒకటి రెండు రోజుల్లో క్లీన్ చేయాలని ఆదేశించారు. అనంతరం జడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సునీత, ఈసి వరుణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనితా, తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** భారత విప్లవోద్యమ నిర్మాత ప్రతిఘటన పోరాట రూపశిల్పి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ హైదరాబాద్‌లోని సుందర విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి రాచర్ల బాలరాజు తెలిపారు. మంగళవారం ఖిలా వరంగల్ పడమరకోటలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పోస్టర్ ఆవిష్కరించారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 19వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటలకే పార్టీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడమైందని, ఈ సభకు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారని కేంద్ర కమిటీ సభ్యులు వీకే పటోలి ఏఐకెఎంఎస్ జాతీయ నాయకులు వేములపల్లి వెంకటరామయ్య ఏపి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి ప్రసాద్, తెలంగాణ కార్యదర్శి వర్గ సభ్యులు జేవి చలపతిరావు, ఐఎఫ్‌టియూ జాతీయ నాయకులు బి ప్రదీప్, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ జి ఝాన్సీ నాయకురాలు వి సంధ్య తదితరులు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి రచించిన వివిధ గ్రంథాలలోని కొన్నింటిని కూర్పు చేసి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఏరిన రచనలు పుస్తకావిష్కరణ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గంగ్రతి హరిబాబు, అయిత యాకయ్య, ఎండి అక్బర్, ఇనుముల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**ములుగు:** ములుగు జిల్లా కేంద్రంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ కరపత్రాన్ని పూర్వ పిడిఎస్‌యూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మంజుల బిక్షపతి గౌడ్ అధ్యక్షతన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమెక్రసీ పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కామ్రేడ్ గంగుల దయాకర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్దయెత్తున విప్లవ అభిమానులు సిపిఐఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి వారసులు స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు తరలిరావాలని గంగుల దయాకర్ పిలుపునిచ్చారు. వివిధ సిపి గ్రూపులలో ఎంతో మంది అమరవీరులు అయినారని వారిని స్మరించుకోవడం కోసం ఈ నెల 29న ములుగు జిల్లా కేంద్రానికి తరలిరావాలని గంగుల దయాకర్ పిలుపునిచ్చారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమెక్రసీ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి సాంబన్న, పివైఎల్ ప్రగతిశీల యువజన సంఘం ములుగు జిల్లా నాయకులు యాకన్న, కుర్రి ఐలన్న, రాజన్న, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ములుగు జిల్లా నాయకురాలు కామ్రేడ్ ఝాన్సీ, కవితక్క, జయ, స్వరూప, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులతో కాజీపేట ఏసీపీ ఆత్మీయ పలకరింపు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** సోమవారం రోజు ఎల్కతుర్తి లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు లో వైద్యపరీక్షలు చేయించుకోనేందుకు వచ్చిన వృద్ధదంపతుల అన్యోన్యత చూసి స్పందించిన కాజిపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తన స్థాయి మరిచి వృద్ధ దంపతులను చేరదీశారు. దంపతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు మీది.. ప్రేమ వివాహమా... అడగటం, వారి వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఆ వృద్ధదంపతులకు ఏసీపీ కొంత ఆర్థిక సాయం చేయడం దృశ్యాలు అక్కడకి వచ్చిన వారికి ఆకర్షణగా నిలిచాయి.

# జనవరి 7న మేడారంలో ఆదివాసీ తెగల సమ్మేళనం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ రెండేళ్లకు ఒకసారి జరిగే ఆదివాసీ జాతరలో 2006 నుండి ప్రతి జాతరకు మేడారం కేంద్రంలో అది ఆదివాసీ తెగల సమ్మేళనం ఆదివాసీ సంఘాలు జరపడం ఆనవాయితీగా వస్తున్నదని అదేవిధంగా 2026 జనవరిలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా జనవరి నెల 7వ తేదీన ములుగు జిల్లా ఆదివాసీ సంఘాల జాక్ ఆధ్వర్యంలో జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ ప్రజలు ఆదివాసీ సంఘాలు తెగల సమ్మేళనంలో పాల్గొనాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడెం బాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వం మేడారంలో సమ్మక్క సారలమ్మ గుడి నిర్మాణం చాలా ప్రతిష్టాత్మకంగా చేపడుతుంటే ములుగు జిల్లాలోని కొందరు అధికారులు పనిగట్టుకొని స్థానిక గుడి పూజారులకు స్థానిక మంత్రి సీతక్కకు చెడ్డపేరు తెచ్చే విధంగా జాతరను విఫలం చేసే ప్రయత్నంలో భాగంగా గుడి శిల్పకారులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల ములుగు జిల్లా జాక్ చైర్మన్ దబ్బకట్ల సుమన్, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్, మహిళ జిల్లా చైర్మన్ చేలా శమంతకమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**ప్రజాపక్షం/నర్సంపేట:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్తా అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం 25 వ మండల పూజల వేడుకల్లో భాగంగా మంగళవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నది. అన్నదాతలుగా రూప ఇండస్ట్రీస్ యజమాని చకిలం శారద కృష్ణమూర్తి, బిర్రు రాజేశ్వరి సునీల్ కుమార్, దాసరి పద్మ జయేందర్ రెడ్డి ఉన్నారని దేవాలయ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ సభ్యులు,ఆలయ పూజారులు,గురుస్వాములు, అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు. నర్సంపేట మండలంలో రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా పనులు నిర్వహిస్తున్న బిర్రు రాజేశ్వరి సునీల్ కుమార్ గత పది సంవత్సరాలుగా దేవాలయంలో జరుగుతున్న మహా అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలుగా ఉంటున్నారని అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ కమిటీ పేర్కొంటూ ఆయనను సన్మానించారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, అయ్యప్ప దేవాలయ గురుస్వామి బాబురావు 25 వేల రూపాయల విలువ చేసే 108 కుర్చీల బహుకరణ చేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు.

# నాగరాజు మృతి పట్ల నివాళులు అర్పించిన మాజీ ఎంఎల్‌ఏ సుదర్శన్‌రెడ్డి

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల వాగ్యానాయక్ తండాకు చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ యువ నాయకుడు బానోతు నాగరాజు అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తమైంది. ఆయన మృతదేహాన్ని మంగళవారం వరంగల్ ఎంజిఎం మార్చురీలో సందర్శించిన నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగరాజు సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగిన యువ నాయకుడని, ఆయన మృతి పార్టీకి అపార నష్టమని పేర్కొన్నారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకుల సంగని సూరయ్య, ప్రముఖ న్యాయవాది రమేష్ యాదవ్, మాజీ ఎంపిపి జాటోత్ రమేష్ నాయక్, మాజీ జడ్పిటిసి సరోజ హరికిషన్ నాయక్, సారంగపాణి, మండల నాయకులు కుమారస్వామి, మండల యూత్‌అధ్యక్షులు వంశీకృష్ణ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల బస్సు జాత

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రచార బస్సు జాతాకు ఘన స్వాగతం పలికి జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. డోర్నకల్ మున్సిపల్ కేంద్రం అశోక్ భవన్ లో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్రఉద్యమంలో భాగస్వామ్యం వహించి, స్వాతంత్ర అనంతరం అనేక సంస్థానాలను భారత్ లో విలీనం చేయడానికి సమరశీల ఉద్యమాలు కొనసా

**ప్రజాపక్షం/నర్సంపేట:** సిపిఐ 100 సంవత్సరాల పండగ ప్రచార జాతను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలో ప్రచార యాత్ర కరపత్రాల మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచార బస్సు జాత 15వతేదిన కొమరం భీం జిల్లా జోడేఘాట్ నుండి బయలుదేరి సిపిఐ పోరాట చరితను ప్రజలకు తెలుపుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో జరుగు వంద సంవత్సరాల ముగింపు సభకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈనెల 20వ తారీకు మధ్యాహ్నం ఒంటిగంటకు నర్సంపేటకు చేరుకొ



గించి, పాలకవర్గాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ, అణగరిన వర్గాలకు ఎన్నో హక్కులు సాధించి పెట్టిన శ్రమనుందని ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్నర్ మీటింగ్‌కు సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహా య తక్కల్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ హాజరై ప్రసంగి ంచడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే బహిరంగ సభలో లక్షలాది మంది ప్రజలు 15 వేలమంది జనసేవా దళ్ ఎర్రదండు కార్యకర్తల క వాతు 40 దేశా ల కమ్యూనిస్టు నేతలు భారతదేశ కాకాకలు దీరిన కమ్యూనిస్టు యోధులు పాల్గొని భారత దేశంలో జీవుల పార్టీగా వందేళ్ళ ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మం లో లక్షలాది మదితో జరుపుకుంటున్నసందర్భంగా జోడేఘాట్ లో ప్రారంభమైన ప్రచార బస్సు జాత ఈ నెల 21న డోర్నకల్ పట్టణానికి చేరుకుంటున్న సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరి నాగేశ్వర్ రావు, మండల కార్యదర్శి తురక రమేష్, టౌన్ కార్యదర్శి జన్నే స్వామి, కే ప్రబేష్, బి మల్లికార్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల ఐక్యత పాలకవర్గాల నియంతత్వ పరిపాలనపై ప్రజల్ని పోరాటాలకు సిద్ధం చేసే విధంగా పోరాట కార్యక్రమాలపై మాట్లాడడం జరుగుతుందన్నారు. ఈ వంద సంవత్సరాల ముగింపు సభ జయప్రదం కోసం సిపిఐ పార్టీ చేపట్టిన ప్రచార యాత్రలకు ప్రజలు ఘనమైన స్వాగతం పలికి ఖమ్మం లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నర్సంపేట మం డల కార్యదర్శి యాకూబ్, జిల్లా సమితి సభ్యులు గోవర్ధన్, కవిత, సిపిఐ నాయకులు సతీష్, నాగరాజు, అరుణ శ్రీలత, స్వరూప, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**ప్రజాపక్షం/వేలేరు:** మండలంలోని మద్దెలగూడెం గ్రామంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేశామని వేలేరు ఎస్సై ఎ సురేష్ మంగళవారం తెలిపారు.ఆయన వివరాల ప్రకారం రోజువారి విధులలో బాగంగా పోలీస్ సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాలలో పెట్రోలింగ్ చేయుక్రమంలో మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా పొంతనలేని సమాధానం చెబుతుండగా అనుమానం వచ్చి విచారించగా వేలేరు మండలోని దొంగతానాలకు పాల్పడుతున్నామని స్టేషన్‌ఘన్‌పూర్‌లో చికెన్ సెంటర్‌లో పనిచేసుకుంటూ జీవన్ని కొనాసాగిస్తున్న జడి శ్రీకాంత్ తండ్రి రమేష్ వయసు 24 వచ్చే జీతం సరిపోవడంలేదని జల్సాలకు అలావటు పడి త క్కువసమయంలో ఎక్కువ డబ్బు సంపాదింవచ్చునని మద్దెలగూడెం గ్రామంలో మధ్యాహ్నం సమయంలో తాళాలు వేసిన ఇండ్లకు ఎవ్వరూలేని సమయంలో డోర్లను పగులగొట్టి వస్తువులు ఆభరాణా లు,డబ్బలు దొంగిలించేవాడని ఆ క్రమంలోనే శ్రీకాంత్, అతనితోపాటు గణేష్ అనే వ్యక్తి కలిసి మద్దెలగూడెంలోని ఓవ్యక్తి ఇంటి తా ళం పగులగొట్టి చొరబడి 62,800నగదు,జతబ ంగారు కమ్మలు,జత మాటీలు, వెడి నగలు మొలతాడు,1ఉంగరం,1చిన్నది బ్రాస్లేట్,1 పెద్ది బ్రా స్లేట్ మొదలైనవి ఎత్తకెల్లడం జరిగింది కనుక పూర్తివివరాలు సేకరించి అతనానా కస్టడిలోకి తీ సుకొని అరెస్టు చేయడం జరిగిందని ఎస్సై ఎ సు రేష్ తెలిపారు.

## పాలకమండలికి ఈ సారైనా మోక్షం లభించేనా..?

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం దేవస్థానం పాలకమండలి ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరిగి తాజాగా రీ నోటిఫికేషన్ జారీ చేసింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ కార్యాలయం నుండి పాలకమండలి ఏర్పాటుకు గతంలో అనేక మార్లు నోటిఫికేషన్ విడుదల చేయగా ప్రతీసారీ వాయిదా పడి గ్రహణం పట్టింది. తాజాగా ప్రభుత్వం కాళేశ్వరం దేవస్థానం పాలకమండలికి రీ నోటిఫికేషన్ జారీ చేసి 20 రోజుల్లోగా దరఖాస్తులు చేసుకునేందుకు ఆశావాహుల నుండి ఆహ్వానించింది. రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరం దేవస్థానం పాలకమండలి నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక మార్లు ప్రకటన జారీ చేయగా చివరి నిమిషంలో పాలకమండలి ఏర్పాటుపై చుక్కెదురైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన అనంతరం కాళేశ్వరం దేవస్థానం పాలక



మండలి ఏర్పాటుకు గతంలో అనేక పలుమార్లు నోటిఫికేషన్ ప్రకటన విడుదల చేసింది. అయితే నోటిఫికేషన్ జారీ చేసిన ప్రతీసారీ పాలకమండలి ఏర్పాటుకు నోచుకోకుండా వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా దేవస్థానం పాలకమండలికి తిరిగి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో దేవస్థానం పాలక మండలిలో చోటు దక్కించుకునేందుకు ఈ ప్రాంతంలోని కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/టేకుమట్ల:**రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.మంగళవారం మండలంలోని గర్మిళ్లపల్లి,వెంకట్రావ్‌పల్లి (బి), పంగిడిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంధ్రాలను ఏర్పటు చేస్తుందన్నారు.రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. అలాగే సన్నరకం సాగు చేసిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు 500 బోనస్ కూడా చెల్లిస్తుందని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్,మార్కెట్ కమీటి చైర్మన్ శ్రీదేవి, తహసిల్దార్ విజయల క్ష్మి ,ఎంపిడివో అనిత, మార్కెట్ కమీటి డైరెక్టర్లు విజేందర్ రెడ్డి, కిరణ్‌రావు, సంపత్, మాతృశ్రీ పౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీనివాస్,జిల్లా ప్రధానకార్యదర్శి కృష్ణరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి సదానందం, రైతులు, అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని సూర్యతండా గ్రామానికి చెందిన గుగులోతు రాజేందర్, గణేష్ కుంట తండాకు చెందిన కాంగ్రెస్ మాజీ వార్డుసభ్యుడు బావ్‌సింగ్, రాయపర్తికి చెందిన కాంగ్రెస్ నాయకులు మచ్చ అశోక్, ఆకారపు కమలమ్మ, బండారి రమ ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందారు. మంగళవారం బాధిత కుటుంబాలకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి వారిని పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. అనంతరం జయరాంతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బానోతు బాలు కూతురు బానోతు అన్షిత ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్యులు ఆమె కాలును తొలగించారు. విషయం తెలుసుకున్న ఝాన్సీరెడ్డి అన్షితను పరామర్శించి ఆర్థి



కసాయం అందచేశారు. అనంతరం గణేష్‌కుంటతండాకు చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ మునావత్ అశోక్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ్ ఆలయ ఛైర్మన్ కృష్ణమాచార్యులు, ఆకుల సురేందర్‌రావు, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, భూక్య సమ్మయ్య, ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, చిర్ర మల్లయ్య, కందికట్ల రాజయ్య, ఉల్లెంగుల యాదగిరి, ఉల్లెంగుల నర్సయ్య, ఎండీ నయీం, భగవాన్, మచ్చ కుమారస్వామి, మందాటి సుదర్శన్‌రెడ్డి, ఎండీ అప్రోజ్, కాంచనపల్లి వనజ రాణి, మచ్చ రమేశ్, మచ్చ నిలయ, గుగులోతు యాకూబ్, షేక్ రఫీక్, ఎండీ గౌస్ ఖాన్, పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం చంద్రుగొండ, దీక్షకుంట గ్రామంలో గ్రామ లక్ష్మి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రైతులకు ఎంఎస్‌పి కల్పన, నాణ్యమైన సేవలు అందించడంపై ప్రభుత్వానికి కట్టుబడి ఉండాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా పర్యవేక్షణ చేపడతామని తెలిపారు. మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు మార్కెట్ కమిటీ సక్రమంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, వెలుగు ఏపిఎం కిరణ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, నెక్కొండ పట్టణాధ్యక్షుడు ఈదునూరు సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మామిళ్ల మల్లారెడ్డి, గోక అనిల్, యువ నాయకులు బక్కి నరేష్, మాజీ సర్పంచ్ ఎర్ర సాంబయ్య, నాయకులు తంశెట్టి సాంబయ్య, దొమ్మటి సుధాకర్, ఎర్ర విజేందర్, పోకల ముత్తయ్య, వడ్డే సురేష్, దాసరి సంపత్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాళ్ళబండి వాణి, కార్యదర్శి కోమల, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్ర అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం/నెక్కొండ:**తీవ్ర అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న దుర్ఘటన నెక్కొండ మండలంలో చోటు చేసుకుంది. బొల్లికొండ గ్రామానికి చెందిన బానోత్ సురేష్ (29) గత మూడు సంవత్సరాలుగా తీవ్రమైన కడుపునొప్పి, కడుపుమంటతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నాడు. అయితే దీర్ఘకాలిక అనారోగ్యం తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన అతడు నవంబర్ 17న సాయంత్రం సుమారు 4.30గంటల సమయంలో తోపనపల్లి గ్రామ శివారులోని స్మశాన వాటిక వద్ద పురుగుల మందు తాగినట్లు పోలీసులు వెల్లడించారు. వెంటనే సురేష్‌ను చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికి మార్గ మధ్యలోనే ప్రాణాలు కోల్పోయినట్లు నెక్కొండ ఎస్ఐ ఎం మహేందర్ తెలిపారు. మృతుడి తండ్రి బానోత్ బాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

## ప్రేమ విఫలమై యువకుడు మృతి

నెక్కొండ మండలంలో ప్రేమ వైఫల్యం విషా దాంతానికి దారి తీసింది. లావుడ్య వాగ్యనాయక్ తండాకు చెందిన బానోత్ నాగరాజు(25) డ్రైవర్‌గా పనిచేస్తూ కొంతకాలంగా ఒక యువతిని ప్రేమిస్తున్నాడు. అయితే ఆ యువతి ప్రేమను అంగీకరించకపోవడంతో తీవ్ర మనస్థానం చెందిన నాగరాజు నవంబర్ 16న ఉదయం తన వ్యవసాయ భూమి వద్ద గడ్డి మందు తాగినట్లు పోలీసులు తెలిపారు. తక్షణమే కుటుంబ సభ్యులు వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ నవంబర్ 18న తెల్లవారుజామున 1.20 గంటలకు నాగరాజు ప్రాణాలు కోల్పోయినట్టు నెక్కొండ ఎస్ఐ ఎం మహేందర్ వెల్లడించారు. మృతుడి తండ్రి బానోత్ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ పొన్నబోయిన యాదమ్మ, అబ్బురబోయిన ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పంపిన ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మండల నాయకులు లేతాకుల రంగారెడ్డి, ఫౌండేషన్ ప్రతినిది ఎండీ యూసుఫ్, సంకినేని ఎల్లస్వామి, చందు రాము, పాక్స్ వైస్ ఛైర్మన్ చెల్లోజు రమేశ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉల్లెంగుల సుధాకర్, మాజీ సర్పంచులు కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం, గజేందర్‌రెడ్డి, పాపయ్య, గడ్డం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం




**ప్రజాపక్షం/ఖానాపూర్:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యమని పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జ్యోతి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ జాతీయ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్ అబ్యూస్ అంటే మాదకద్రవ్యాల దుర్వినియోగం లేదా మాదక ద్రవ్యాల వ్యసనం నుండి విముక్తి కల్పించే అవగాహన కార్యక్రమం మీద ప్రతిజ్ఞ చేయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ అనేది డ్రగ్ ఫ్రీ ఇండియాను సాధించడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక జాతీయ కార్యక్రమమని, ఇందులో ఉన్నత విద్యాసంస్థలు, యూత్ క్లబ్‌లు, మహిళా సంఘాలు, యువతను మహిళలను కమ్యూనిటీ సభ్యులను చైతన్యపరిచి డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించడం కోసం ఒక కార్యక్రమం చేపట్టింది, పల్లె డాక్టర్లు డాక్టర్ కల్పన, సునీత, నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, హేమలత, సబిత, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి, హెల్త్ సూపర్‌వైజర్ దేవికా, హెల్త్ అసిస్టెంట్‌లు గొడిశాల భాస్కర్, విజయ, వినోద, మోక్ష మేరీ,




సునీత, సుజాత, రజిత, రమ్య, హరికిషన్, ఆశాలు సంధ్య, చిట్టి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ములుగు:** డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టి డ్రగ్స్ రహిత ములుగు జిల్లాగా నిర్మిద్దామని జిల్లా సంక్షేమాధికారి తుల రవి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ 5 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకొని దివ్యాంగులు, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్ల సాధికార శాఖ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహిరంగ అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారి తుల రవి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ అందరం కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలని సందేశం ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్, జిల్లా సంక్షేమాధికారి తుల రవి, నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా ఇన్‌చార్జి నాగేంద్ర, డిడబ్ల్యూఓ కార్యాలయ సిబ్బంది మీర్జా బేగ్, ఎఫ్ఆర్ఓ గణేష్, డిసిపియూ, సిహెచ్ఎల్, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, వివిధ శాఖల అధికార యంత్రాంగం సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపాల్ అధ్వర్యంలో మారకద్రవ్యాల నిర్ములన సేవు టూ డ్రగ్స్, సేవు టూ లైఫ్ నినాదాలతో మున్సిపల్ కార్యాలయం నుండి అంబేడ్కర్ చౌరస్తారకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ యువశక్తి సమాజం మరియు దేశఅభివృద్ధిలో ముఖ్య మైన పాత్ర పోశిస్తుందని అన్నారు. హుస్నాబాద్ సి ఐ శ్రీనివాస్, ఎస్ ఐ లక్ష్మ రెడ్డి, సహకార సంఘం చైర్మెన్ బి. శివయ్య, మాజీ ఎంపిపి అకుల వెంకన్న, కౌన్సిలర్లు రాజు, సదానందం, మున్సిపల్ సిబ్బది పాల్గోన్నారు.

**వేలేరు :** నేటిసమాజంలో యువత మత్తపదార్థాలకు అలవాటు పడి తమవిలువైన జీవితాలను కోల్పోతున్నారని ఎంఆర్ఓ కోమి,ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎంఇఒ మొగిలిచెర్ల చంద్రమౌళి తెలిపారు.మంగళవారం వేలేరు మండలంలోని వివిధప్రభుత్వ పాఠశాలలోని విధ్యార్థినీ,విధ్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే అనర్థాలను వివరిస్తూ విధ్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసకాకుండా ఉండాలని రేపటి భావి భారత పౌరులుగా ఆదర్శంగా నిలువాలని మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య ఆధ్వరంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విధ్యార్థులు,ఉపాధ్యాయులు ప్రతిజ్ఞచేశారు కార్యక్రమంలో హెచ్ఇఒ వెంకటేశ్వర్లు,హెచ్ఎస్ కుమార స్వామి,ఎపిఒ విజయ, గ్రామపంయితీ కార్యదర్శి రవి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**దేవరుప్పుల:** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒ



క్కరు కృషి చేయాలని ఎస్ఐ సృజన్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో యువకులు, రాజకీయ నాయకులతో వారు మాట్లాడుతూ గ్రామాలలో డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. డ్రగ్స్




రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వం సంకల్పంతో భాగస్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

**అల్లాదుర్గం:** డ్రగ్స్ నిర్మూలకై నషా ముక్త్ భారత్ లో భాగంగా జూనియర్ కళాశాల విద్యార్థులతో, వివిధ శాఖల అధికారులు మంగళవారం డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి ర్యాలీని ప్రారంభించారు. యాంటీ డ్రగ్స్ నినాదాలతో కాలేజీ నుండి ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు విద్యార్థుల జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో, ఆరోగ్యవంతమైన జీవన శైలి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, సిడిపిఓ,హెల్త్ ఆఫీసర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు మంగళవారం స్థానిక ఎస్సై రాజేష్ అవగాహన కల్పించారు. నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు మత్తు పానీయాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే ఆధునిక పరిజ్ఞానం పెరిగిన కొలది సైబర్ నేరగాళ్లు విచిత్ర రూపంలో ప్రజలను మోసం చేస్తున్నారని సైబర్ నేరగాళ్ల పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.



**కన్నాయిగూడెం:** డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సిడిపిఓ ప్రేమలత అన్నారు. నషా ముక్త్ అభియాన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏటూరు నాగారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం ఆశ్రమ పాఠశాలలో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడకూడదని వాటిని వాడడం వలన వచ్చే అనార్థాలను వివరించారు. ఆరోగ్యపరంగా వ్యాధులు కుటుంబ పరంగా కలహాలు ఆర్థిక నష్టాలు, వీటి ప్రభావం రాష్ట్ర దేశ అభివృద్ధిపై జరిగే నష్టాలను చర్చించారు. విద్యార్థులందరూ ఈ విషయాలు వారి కుటుంబ సభ్యులతో చర్చించి ఇంట్లో వారికి, స్నేహితులలో ఇలాంటి చెడు అలవాట్లు ఉన్నట్లయితే వాటిని మనిపించేలా చూసుకోవాలని లేదా వారి సమాచారాన్ని మహిళాభివృద్ధి శిశు శాఖ వారికి తెలిపినట్టు అయితే అలాంటి వారికి అవగాహన కల్పించి డి అడిక్షన్ సెంటర్‌కు సంప్రదించేలా చేసి ఎక్కడ సరైన చికిత్స చేయడం జరుగునో తద్వారా అలాంటి వారు చెడు వ్యసనాల నుండి బయటపడేలా చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోటేశ్వర్ రావు, సూపర్‌వైజర్ పుష్పవతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామాయంపేట:** డ్రగ్స్ రహిత సమాజా



నికై ఆయూష్ శాఖ అద్వర్యంలో శిక్షకులు మద్దెల భరత్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. మంగళవారం పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల సమాజానికి తీవ్ర హాని కలుగడంతో పాటు ఆర్థిక పరంగా కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ఎక్కువగా 15 నుండి 25 సంవత్సరాల యువకులు డ్రగ్స్ బారిన పడుతుండడంతో చదువుపై ఏకాగ్రతను కోల్పోయి బానిసలవుతున్నారన్నారు. డ్రగ్స్ వినియోగం దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రబావం చూపుతుండడంతో ప్రభుత్వాలు డ్రగ్స్ నిర్మూలన దిశగా కృషి చేస్తున్నాయన్నారు. విద్యార్థి దశ నుండి ఇటువంటి విషయాలపై అవగాహన ఉండడం ద్వారా వారిని చెడు వ్యసనాలకు దూరంగా ఉంచొచ్చన్నారు. పాఠశాల ప్రదానోపాద్యాయులు నాగమణి, ఉపాద్యాయ సిబ్బందితో పాటుఅంగన్వాడీ టీ చర్లుజమున,దేవలక్ష్మీ, ఆశావర్కర్లు పద్మ, అనిత,నాగలక్ష్మీ, ఎం. పద్మఉన్నారు.




## రైస్‌మిల్లులో చోరీ

**ప్రజాపక్షం/రామాయంపేట:**రామాయంపేట మండల పరిదిలోని ప్రగతి ధర్మారంలో గుర్తు తెలియని వ్యక్తులు రైస్‌మిల్లులో చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం సోమవారం రాత్రి గ్రామ శివారులోని మహేశ్వరి రైస్‌మిల్లులో వెనుక బాగంలోని షటర్ పగలగొట్టి అందులో చొరబడ్డారు. రెండు మోటార్లు పగలగొట్టి అందులోని కాపర్ వైర్‌తో పాటు ఇన్వర్టర్ బ్యాటరీ, విద్యుత్ ఎర్త్ పట్టీలు దొంగిలించారు. బియ్యం బస్తాలు సైతం ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం మిల్లుకి వెళ్లిన కార్మికులు చోరి జరిగిన విషయాన్ని గుర్తించి యజమాని దృష్టికి తీసుకెళ్లారు. ఈఘటనపై మిల్లు యజమాని శ్రీనివాస్ రామాయంపేట పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



**ప్రజాపక్షం/రామాయంపేట:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మండల కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు బండారి మహేందర్‌రెడ్డి బోజన ప్లేట్లు అందజేశారు. మంగళవారం మండలంలోని జాన్సీలింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రబాత్‌రావు చేతుల మీదుగా మహేందర్‌రెడ్డి విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సుప్రబాత్‌రావు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్ రావు అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో తీసుకెళ్తున్నారని అన్నారు. రామాయంపేటకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయించిన ఘనత రోహిత్‌కే దక్కిందన్నారు. మండల పార్టీ అద్యక్షులు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ఎలాంటి సహకారమైన చేసేందుకు తనవంతుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇకపై మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు తన సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు శివ, కుమార్‌సాగర్, ఫౌల్, సత్యనారాయణ, మాణిక్యరెడ్డి, రవితేజ్, ప్రవీణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువపత్రాలు కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ద్విచక్ర వాహనదారులు ధ్రువపత్రాలు, హెల్మెట్ కలిగి ఉండాలని పోలీసుల సూచించారు. నిజాంపేట మండల కేంద్రంలో స్థానిక ఎస్సై రాజేష్ ఆదేశాల మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పరుశురాం గౌడ్, మురళీధర్, కానిస్టేబుల్ అశోక్ ఉన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల అవగాహన కల్పించే దిశగా మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ 2025 కార్యక్రమం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో డిప్యూటీ తహశిల్దార్ రామారావు నిర్వహించారు.ఎంపీడీవో లావణ్య, ఏవో మనోహిత్, కార్యదర్శి భాగ్యలక్ష్మి, జీపీవో కర్ణాకర్, సత్యం, ఏఎన్ఎం వసంత, సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల కేంద్రంలో లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు బసన్న గారి బాలకిషన్, బలరాం ఆధ్వర్యంలో పండితులు ప్రవీణ్ శర్మ పర్యవేక్షణలో స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆల య నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## రోడ్లపై ధాన్యం అరబోస్తే చర్యలు

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల కేంద్రంలో రోడ్ల పై ధాన్యం ఆరబోస్తే చర్యలు తీసుకుంటామని రేగోడ్ ఎస్సై పోచయ్య తెలిపారు మంగళవారం రోడ్ల పై ఆరబోసిన ధాన్యం రైతులను పిలిచి వెంగనే తొలగించాలని సూచించారు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రోడ్లపై ధాన్యం ఆరబోస్తే ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రాణాలు పోతున్నాయన్నారు. రైతులు రోడ్లపై ధాన్యం పోయకుండా ఖాళీ ప్రదేశాలో ఆరబెట్టుకోవాలని సూచించారు,

## ఇండ్లను పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీవో రాజీరెడ్డి పరిశీలించారు. నిజాంపేట మండలం కే.వెంకటాపూర్, నార్లపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్లు, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి, కార్యదర్శులు స్రవంతి, ప్రేమలత ఉన్నారు.

## రవీంద్రభారతిలో ఫొటో పెట్టడం గర్వకారణం

**ప్రజాపక్షం/ తొర్రూరు :** చిన్నతనం నుంచి రవీంద్రభారతి అంటే ఒక కళ...అలాంటి రవీంద్రభారతి వేదికగా తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 'శర పంజరం' సినిమా జీరో బడ్జెట్‌లో తీసినందుకు తెలంగాణ దర్శకులుగా తన ఫొటొ పెట్టడం సంతోషంతో పాటు అదృష్టంగా భావిస్తున్నానని మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన 'శరపంజరం' సినీ దర్శకుడు గట్టు నవీన్‌కుమార్ చెప్పారు. రవీంద్రభారతిలో ఒక ప్రదర్శన చేసినా చాలు అనుకునేవాన్ని అలాంటిది తన ఫొటోనే పెట్టడం సంతోషంగా ఉందన్నారు.

# రైతులకు మేలు చేకూర్చే ప్రణాళికలు

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




**ప్రజాపక్షం/కౌడిపల్లి :** రైతుల ఆర్థిక అభ్యున్నతికి సహకార సంఘాలు దోహద పడతాయని సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గేటు వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహమ్మద్ నగర్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సునీత రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, సహకార సంఘాల వార్షికోత్సవం సాంప్రదాయమని అన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని వ్యవసాయ అవసరాలకు వివిధ రకాలుగా సంఘాల ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చు అన్నారు. సంఘాల ద్వారా దాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతుందన్నారు. తద్వారా దళారీల భారీ నుండి రైతులను కాపాడమే గాక సంఘం బలోపేతం అవుతుందని అన్నారు. దాన్యం కొనుగోలు ద్వారా వచ్చే కమిషన్లతో సంఘం అభివృద్ధికి వినియోగిస్తారని అన్నారు. మహమ్మద్ నగర్ సహకార సంఘం దిన దినాభివృద్ధి చెందుతూ లాభాల బాటలో నడుస్తుందన్నారు. అలాగే రైతులు ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాలని అన్నారు. ఆయిల్ ఫామ్ ఒకసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు వస్తుందని ఎలాంటి జంతువుల బెడద లేకుండా తక్కువ నీటితో పంట సాగు చేసుకోవచ్చన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర్ పంటలు సాగు చేసుకోవచ్చునని మూడు సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు ఆదాయం వస్తూనే ఉంటుందని అన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలన్నారు. సహకార సంగం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, సహకార సంఘం ద్వారా ఫిక్స్ డిపాజిట్లు చేస్తున్నామని ఆసక్తిగల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సంఘం కోటి 50 లక్షల పైగా లాభాల బాటలో నడుస్తుందన్నారు. ప్రస్తుతం సంఘం ద్వారా అసైడ్ భూములకు క్రాఫ్ లోన్లు అందిస్తున్నామన్నారు. లాభాల ద్వారా రైతులకు ఉపయోగపడే విధంగా సంఘం సభ్యుల సూచన మేరకు ఇతర కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పై రైతులకు సి ఎఫ్ ,ఎల్ కౌన్సిలర్ దుర్గేష్ , ఆసిఫ్ అవగాహన కల్పించారు. రైతులు సైబర్ నేరాల బారిన పడద్దని ఫోను కు వచ్చే ఎలాంటి బ్యాంకు ఓటీపీలు, లింకులు ఓపెన్ చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, ప్రాథమిక సహకార సంఘం జిల్లా అధికారి రాజ్ కిరణ్, ఆయిల్ ఫామ్ డిప్యూటీ మేనేజర్ అశోక్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్, సొసైటీ సీఈవో దుర్గా గౌడ్, సిబ్బంది సుధాకర్, విష్ణు, అనిల్, రైతులు దుర్గారెడ్డి, మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సారా రామా గౌడ్, శ్రీనివాసరావు, ఎల్లం, పోల నవీన్, బోయిని వీరయ్య, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు అధికారులు సిబ్బంది ఉన్నారు.

# యువత కెరీర్‌పై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** యువత కెరీర్ పై దృష్టి సాధించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు అన్నారు. మంగళవారం పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలు, బాల్య వివాహాలకు సంబంధించిన విషయాల పట్ల జిల్లా ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, ఎంపీడీవో విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, మాదక ద్రవ్యాల పైన ప్రతిజ్ఞ చేయించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ.. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. యుక్త వయస్సులో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా చదువు పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం యాంటీ డ్రగ్స్ కు సంబంధించిన విషయాలను ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, అధ్యాపక బృందం, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీబీ రోగులకు పోషణ్ కిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ రోగులకు రూ.7800 విలువ చేసే ప్రోటిన్ ఫుడ్ కిట్లను అందజేశారు. అనంతరం రోజారెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.మెడికల్ ఆఫీసర్ నందనాదేవి మాట్లాడుతూ ప్రతీ రోజు సమయానికి ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. డిస్టిక్ జీఎల్టీకో ఆర్డినేటర్ డాక్టర్ వెలూరి శారద, రీజియన్ చైర్‌పర్సన్ దామెర సరేశ్, జోన్ చైర్‌పర్సన్ వజినపల్లి దీప, డిస్టిక్ క్యాబినేట్ మెంబర్స్ డాక్టర్ ఎస్.నాగవాణి, వజినపల్లి శైలజ, ట్రెజరర్ వేముల మంజుల, ఉమారెడ్డి, డాక్టర్ మిరాజ్,డాక్టర్‌మానస, డాక్టర్ కుసుమ ఉన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని వరంగల్ డాక్టర్ ఎంపీ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లంద క్లబ్ లో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలసి కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నాయకత్వ గుణాలను వెలికితీయడంలో క్రీడలు దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు యువతులు చేసిన జానపద నృత్యా లు అలరింపజేశాయి. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, అవగాహనపై ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా యువజన, క్రీడా అధికారి సిహెచ్ రఘు, జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం ఆర్యవైశ్య యువ నేత, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ సంతోష్, సంజన దంపతుల సౌజన్యంతో పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గుప్త, మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, ప్రతి మంగళవారం దాతల సహకారంతో అన్నార్తుల ఆకలి తీర్చుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి, సేవా గుణం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. కిరాణ వర్తక సంంఘ అధ్యక్షులు సిద్ది బిక్షపతి గుప్త, ఆర్య వైశ్య సంఘం నేతలు నేతి శ్రీనివాస్ గుప్త, నాగేంద్రం గుప్త, కైలాస ప్రశాంత్ గుప్త, గంగిశెట్టి ఉమేష్ గుప్త, దుబకుంట లక్ష్మణ్ గుప్త, మల్యాల వెంకటేశం గుప్త, విజయ్ గుప్త, జిల్లా రాములు గుప్త, గంగిశెట్టి ప్రవీణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని ధర్మసాగర్ గేటు వద్ద శ్రీహనుమాన్ ఆలయ వార్షికోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు రాజేశ్వర శర్మ, సుమన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి హోమం, పంచామృతాభిషేకం చందన అలంకరణ, అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు కాజీపేట రాజేందర్, రాజకీయ ప్రముఖులు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండరీగం గౌడ్, నాయి బ్రహ్మ మెదక్ జిల్లా అధ్యక్షుడు స్వామి నాయి, రాయగిరి గౌడ్, వీరేశం అప్ప, జీవన్ గౌడ్, నర్సింలు గౌడ్, ప్రదీప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాజు, రాము, లక్ష్మణ్, శంకర్, సత్యనారాయణ రెడ్డి, కిష్టయ్య, మర్రి శ్రీనివాస్, సంతోష్ గౌడ్, గోవిందుపల్లి రాజు, రాజు గౌడ్, గ్రామ పెద్దలు మహిళా భక్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశం కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ ఆర్‌అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన మల్లేశం (25) అనారోగ్యంతో మృతి చెందారు. మృతునికి భార్య, ఆరు నెలల బాబు, తల్లి ఉన్నారు. తండ్రి గత కొన్ని ఏళ్ల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పల్లెపహాడ్ యువతరం యూత్ నాయకులు మల్లేశం కుటుంబాన్ని పరామర్శించి సుమారు రూ 5 వేల విలువ చేసే బియ్యం, నిత్యవసర సరుకులు బాధిత కుటుంబానికి అందించారు. యువతరం యూత్ అధ్యక్షులు కొమ్ము నరేష్ యాదవ్ మాట్లాడుతూ మల్లేశం మృతి కుటుంబానికి తీరని లోటని, చిన్న వయసులో మన నుండి దూరమవడం బాధాకరం అని అన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు నర్సింలు, శేఖర్, స్వామి, శేఖర్, రాజయ్య, బాబు, దుర్గయ్య, బిక్షపతి, అనిల్, శ్రీకాంత్, ఆంజనేయులు, యాదగిరి, స్వామి, మధు తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపేటలో ఎన్ఎస్ఎస్ శిబిరం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** విద్యార్థులు తప్పులు చేయొద్దని తెలిసినా, ఆ తప్పులనే మళ్ళీ మళ్ళీ చేస్తున్నారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ అన్నారు. మంగళవారం నాడు మల్లంపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు చేపట్టిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో అయినా ముఖ్యవక్తంగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగం పైన ఆధారపడకుండా తమ వ్యక్తిగత నైపుణ్యాల పెంచుకోవడానికి ఈ శిబిరం ఎంతో దోహదపడుతుందన్నారు. ఉదయమే రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ప్రభు విద్యార్థులతో యోగ చేయించారు. సోమవారం రాత్రి పోలీస్ కళాజాత బృందం సురేందర్ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై ఆటపాటలతో విద్యార్థులకు, గ్రామస్తులకు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జూలకంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు వికాస్ విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** రాష్ట్ర స్థాయి 69వ ఎస్‌జిఎఫ్ టోర్న మెంట్‌కు సిద్దిపేట పట్టణ పరిధిలోని వికాస్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మధుమోహన్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అండర్17 ఫుట్‌బాల్ విభాగంలో రిషికేష్, అండర్ 17 క్రికెట్ విభాగంలో మన్విత్‌రెడ్డి, అభినవ్‌రెడ్డిలు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజ మాన్యం డాక్టర్ బాస్కర్‌రావు,ప్రిన్సిపాల్ మధుమో హన్,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులకు చేయూత

**ప్రజాపక్షం, కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలో మండల ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యుడైన మెరుగు మల్లిఖార్జున్ తండ్రి మెరుగు రాజమౌళి గత కొద్ది రోజుల క్రితం చనిపోవడం జరిగింది. వారి కుటుంబానికి యూనియన్ సభ్యులు 50 కిలోల బియ్యంను అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు మౌటం రమేష్, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్, క్యాషియర్ గాజుల మల్లేశం, వైనాల సుభాష్, తవుటం సుధాకర్, కోడిగుడి సంతోష్, ఉడుత సాయి తదితరులు పాల్గొన్నారు.

## షైన్‌లో ఘనంగా విద్యార్థుల ఉన్నతి కార్యక్రమం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హనుమకొండ బాల సముద్రంలోని, షైన్ హై స్కూల్ లో నా పాఠం నేను చెబుతా.. నర్సరీ నుంచి 7 వరకు, ఉన్నతి సక్సెస్ ఫుల్ సుప్రమసీ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమం లో పిల్లలు వారి లోని సృజనాత్మకతను చక్కగా ప్రదర్శించారు. పిల్లలు అనేక వేషాలతో చూపరు లను ఆకట్టుకున్నారు. వారిలోని నైపుణ్యాన్ని చూసి అందరూ ఆశ్చర్య చకితులయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షైన్ పాఠశాలల ఛైర్మన్ మూగల కుమార్ యాదవ్, డైరెక్టర్ రమా, ప్రిన్సిపల్స్ సబిత, ప్రగతిరెడ్డి, విశాల్, రాజ్ కుమార్, రాజు, పులి శ్రీనివాస్, మానస పాల్గొ న్నారు. పిల్లలలోని ఈ నైపుణ్యాన్ని, నైతిక విలువ లను కాపాడే ప్రయత్నం చేసిన చిన్నారులను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులకు నీట్, జెఇ, ఎంసెట్ శిక్షణ ఇవ్వాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను నీట్, జేఈ, ఎంసెట్, తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ కన బరిచే విధంగా కోచింగ్ ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్, సాంఘిక సంక్షేమ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ విద్యాలయాల అధికారులతో సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయే విద్యాసం స్థల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో నీట్, జేఈ, ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్, విద్యార్థుల ఎంపికకు ఎలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో టెస్టు లను నిర్వహిస్తున్నారా అని అధి కారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసముద్రంలో గిరిజన విద్యార్థులకు స్టెమ్ 60 అనే కార్యక్రమంతో నీట్, ఎంసెట్, జెఈఈ కోచింగ్ ఇస్తున్నారని, ఇదే తరహాలో ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల జూనియర్ కళా శాలల్లోనూ కోచింగ్ ను నిర్వహించాలన్నారు. ఇందుకు విద్యార్థుల ఎంపికకు సంబంధించి మూడు విడతలుగా పరీక్షలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నీట్, ఎంసెట్, జేఈఈ, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించేలా కృషి చేయాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్వో వై.వి. గణేష్, డీటీడబ్ల్యూవో ప్రేమకళ, బిసిసంక్షేమ అధికారి నరసింహస్వామి, వివిధ గురుకు లాల ఆర్సిఓలు, అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత పునరావాస కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మద్యం, మత్తుపదా ర్థాల వ్యసనంతో కుటుంబాలు, సమాజం తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వ్యసనపరులకు ఉచిత చికిత్స, కౌన్సిలింగ్, పునరావాస సేవలు అందించే కేంద్రం సేవలు ప్రారంభమయ్యాయి. ఆర్థిక, ఆరోగ్య, మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి సమగ్ర వైద్యం, ఆధ్యాత్మిక–మానసిక శిక్షణ అందిస్తున్నారు. ఐ ఆర్ సీఏ ద్వారా మద్యపాన–మాదకద్రవ్య రోగులకు ఉచిత చికిత్స, మందులు, సేవలు లభిస్తున్నాయి. నిరం తర పర్యవేక్షణతో పాటు కుటుంబాలకు సలహాలు, మార్గదర్శకత్వం కూడా ఇస్తున్నారు. యువతలో మత్తుప దార్థాల వినియోగాన్ని తగ్గించేందుకు ఓడిఐసీ ద్వారా కౌన్సిలింగ్, పునరావాసం, రిఫరల్ సేవలు అందిస్తు న్నారు. సీపీఎల్ఐ కార్యక్రమం ద్వారా 8–18 ఏళ్ల బాల బాలికలకు విద్య, నైపుణ్యాభివృద్ధి, నైతిక విలువలు, మానసిక చికిత్స వంటి సేవలు అందిస్తున్నారు. చెడు వ్యసనాలను నివారించి సమాజంలో గౌరవంగా జీవిం చేలా చేయడం ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యం అని నిర్వా హకులు తెలిపారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఫర్ యూత్ ఆధ్వర్యంలో హనుమకొండ నయీమ్‌నగర్‌లోని డీఅడి క్షన్ సెంటర్‌లో మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై నిరంతర పర్యవేక్షణ

### ఎంపి కడియం కావ్య
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అధికా రులు నిరంతర పర్యవేక్షణ చేయాలని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య తెలిపారు. మంగళవారం ఐడి ఓసి కార్యాలయ సమావేశపు హాలులో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ సమావే శంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దిశా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించా లని సూచించారు. వైద్య సేవలపై సమీక్షించిన చైర్మన్ 45 శాతం ఆపరేషన్లు, 55 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. కు.ని. ఆపరేషన్లు అవగ హన కల్పించాలని సూచించారు. ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్సీడీ, డయాబెటిస్, హైపర్ టెన్షన్, కాన్సర్ స్క్రీనింగ్ పకడ్బం దీగా జరగాలని స్పష్టం చేశారు. గుర్తించిన వారికి నాణ్య మైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మలేరియా సోకకుండా ముందస్తు పరీక్షలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉన్నందుకు వైద్య సేవలను అభినందించారు.డయాలసిస్ సేవలు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులోకి తేవాలని సూచిం చారు. కేంద్రం ఇచ్చిన నిధులను సద్వినియోగం చేయా లని, జాప్యం వల్ల నిధులు వాపసు వెళ్లే అవకాశం ఉందని, 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 12 ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలకు స్థల సమస్య ఉందని తెలుపగా ఎందుకు జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం బాగా అభివృద్ధి కావాలని పథ కాలు ఇస్తున్నామని పర్యవేక్షణ లోపం వల్ల జాప్యం జరుగుతోందని అన్నారు. చిన్నారులు అరిజం ఆరోగ్య ఆర్టిజం సమస్యల పరీక్షలు నిర్వహించేలా అంగన్ వాడి సిబ్బందికి అవగహన కల్పించాలని సూచించారు. జిల్లాలో 431 పాఠశాలలున్నాయని, 14208 విద్యార్థు లున్నారని తెలిపారు.పిఎం శ్రీ 8 పాఠశాలలు ఉన్నా యని, నూతనంగా ఒక పాఠశాలకు ప్రతి పాదనలు పంపినట్లు తెలిపారు. నోట్స్ లో పిఎం శ్రీ వివరాలు పెట్టాలని తెలిపారు. 12 భవిత కేంద్రాల్లో 60 మంది విద్యార్థులు ఉన్నారని డీఈఓ చెప్పిన సమాచారం మేరకు ఎలాంటి సేవలు అందిస్తున్నారని ఎంపీ అడిగిన ప్రశ్నలకు డీఈఓ సమగ్ర సమాచారం చెప్పడంలో డీఈఓ కన్ ఫ్యూ జ్ అవుతున్నారు. ఈ సారి సమగ్ర సమాచారంతో రావాలని, సమగ్ర సమాచారం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటిస్తున్నారా, ఆకస్మిక తనిఖీలు చేయాలని తెలి పారు. కేంద్ర పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దని, మళ్లీ దిశా కమిటీ సమావేశం నిర్వహిస్తామని, సమగ్ర సమా చారంతో అధికారులు హాజరుకావాలని ఎంపీ కోరారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, సింగరేణి సిఎస్ఆర్ నిధులు ఈ ప్రాంత అభివృద్ధికి కేటా యించాలని, ఇతర ప్రాంతాలకు కేటాయించరాదని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, డిఆర్డీఓ బాలకృష్ణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, కెటిపిపి సీఈ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించిన ఎస్ఐ

**ప్రజాపక్షం/సంగెం :** వరంగల్ జిల్లాలోని గవిచర్ల గ్రామం నుండి మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహ దారి ఇటీవల తీవ్రమైన సమస్యగా మారింది. రహదా రికి ఇరువైపులా నియంత్రణ లేకుండా పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, పొదలు ప్రయాణికులకు ఇబ్బందు లను కలిగించడంతో పాటు కొన్ని చోట్ల వాహనాలు సులభంగా వెళ్లేందుకు కూడా అడ్డంకిగా మారాయి. స్థానిక ప్రజలు పలుమార్లు ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ, పెరిగిపోయిన అడవి పచ్చిక వల్ల రహదారి సంకుచితమై ప్రమాదా లకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా స్కూల్‌కి వెళ్లే చిన్న పిల్లలు, బైక్‌పై ప్రయాణించే యువకులు, ఎమర్జెన్సీ వాహనాలు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ఈ నేపథ్యంలో, మేరకు సర్కి ల్‌కు చెందిన ఎస్ఐ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే చర్యలు ప్రారంభించారు. ఎస్సై వంశీకృష్ణ సిబ్బందితో కలిసి డోజర్ సహాయంతో రహదారికి ఇరు వైపులా పెరిగిన పిచ్చి మొక్కలను, అడవి పొదలను పూర్తిగా తొలగించారు. రోడ్డు అంచుల వరకు ఉన్న జంగిల్ శుభ్రం చేయడంతో రహదారి మరింత విశా లంగా, సురక్షితంగా మారింది.

ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడ కూడదు. రహదారి ఎల్లప్పుడూ సౌకర్యవంతంగా ఉండాలి. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వెంటనే స్పందించాం. ఇలాంటి సమస్యలు ఎక్కడ ఉన్నా గ్రామస్తులు వెంటనే పోలీసులకు లేదా స్థానిక అధికారులకు తెలియజేయాలి అని అన్నారు. త్వరితగ తిన స్పందించిన పోలీసులకు ధన్యవాదాలు" అని అభి ప్రాయపడ్డారు.



## నిరుపేద వధువుకు పుస్తె మట్టెల వితరణ

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన ఆరటి రేణుక నరసింహులు గార్ల కుమార్తె సాయి వివాహం అయినందున, ఈ సమాచారాన్ని గ్రామ టిఆర్ఎస్ నాయకుల సహకారంతో మెదక్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డికి తెలుపగా ఈరోజు వారి వివాహా నికి గ్రామ నాయకులు నగదు రూపేనా వారి కుటుంబానికి అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాతి లక్ష్మా గౌడ్, దొంతర మైన దుర్గయ్య, పాగాల ఎల్లం, గుమ్ములసిద్ధ రాములు, మంగలి నరసింహులు, సాకలి శ్రీనివాస్, కిష్టయ్య మంగలి శ్రీనివాస్, రాములు, రాజ్యం, మేట్టు రాజు, ఏమ్మ సిద్దయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

### ఆరుగురికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/చేర్యాల :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో శెట్టి భాస్కర్ ఇంట్లో సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన సంఘ టన ఆకునూరు గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే భాస్కర్ రోజు మాదిరిగానే ఉదయం లేచి గ్యాస్ స్టవ్ ఆన్ చేయ దంతో ఒకటేసారి సిలిండర్ పేలడంతో రేకుల కప్పు ఊడి బెడ్ రూంలో పడుకున్న భార్య కావ్య, తండ్రి, పిల్లలపై పడడంతో తీవ్ర గాయాలు కావడంతో 108 సహాయంతో చేర్యాల ప్రభుత్వ ఆసుప త్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం సిద్దిపేట ప్రభుత్వ ఆసు పత్రికి తరలించగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, క్షతగా త్రులను ఫోన్లో పరామర్శించి డాక్టర్లతో మెరుగైన వైద్యం అందించా లని కోరారు. గ్రామస్తులు ఇంటి పై కప్పు పై నీళ్లు చల్లి మంటలు ఆర్పారు.దాదాపు 5లక్షల వరకు నష్టపరిహారం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.

## కొండపాక ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలన

**ప్రజాపక్షం/కొండపాక :** కొండపాక గ్రామానికి చెందిన గడీల బాలవ్వ ఇందిరమ్మ ఇల్లును పూర్తిచేసుకోవడంతో, ఎంపీడీవో వెంక టేశ్వర్లు, ఎంఆర్వో, మండల ఏఈ, గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బట్టా పరుశురాములు తదితరులు ఇంటిని సందర్శించారు.అధికారులు అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్‌ని పరిశీలించారు.రాష్ట్రంలో పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు వేగంగా మంజూరు చేసి నిర్మా ణంలో పర్యవేక్షణ చేస్తోందని పలువురు తెలిపారు.మండలంలో అనేక ఇండ్లు పూర్తి చేసుకొని ఎన్నో కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొయ్యడ వేంకటేశం, గజవెల్లి సుదర్శన్, మాజీ అధ్యక్షుడు సాయి బాబా, మాజీ ఎంపిటీసీ అంజయ్య, మాజీ ఎంపిపీ కనకరాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సిద్ధులు ఇతరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావుకు ధన్యవాదాలు తెలిపిన వికాస తరంగిణి సభ్యులు

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట అర్బన్ మండలం కిష్టసా గర్ గ్రామ పరిధిలోని ఎకరం స్థలంలో నిర్మించిన వేద భవన్ వికాస తరంగిణి భవనంకు 4లక్షల రూపాయల విలువ చేసే గ్రానేట్‌ను మంగళవారం మాజీ మంత్రి ఎంఎల్ఏ తన్నీరు హరీష్‌రావు అందజే శారు. ఈ సందర్భంగా వికాస తరంగిణి సభ్యులు మాట్లాడుతూ వికాస తరంగిణి నిర్మాణానికి మాజీ మంత్రి ఎంఎల్ఏ హరీష్‌రావు కలిసి సహకారం అందించాలని అడగగానే స్పందించి 4లక్షల విలువ చేసే గ్రానేట్‌ను అందించిన హరీష్‌రావుకు దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాల సాయిరాం,వికాస తరంగిణి సభ్యులు బుక్క రాములు, సుజాత,జైహైంద్ రెడ్డి,అంజిరెడ్డి,కృష్ణమూర్తి, మల్లేశం పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామా లలో వివిధ కేసులలో రౌడీ షీటర్లుగా నమోదైన రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడ వలు సృష్టించకూడదన్నారు. ఎవరు కూడా అల్లర్లకు పాల్పడకుండా బెదిరింపులకు పాల్పడ కుండా సత్ప్రవర్తనతో మెలుగుతారో వారిని గుర్తించి పై అధికారులకు సూచనలతో రౌడీ షీట్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఎస్ఐ పవన్‌కుమార్, తదితరులున్నారు.

## కోటగుళ్లలో సత్యనారాయణ వ్రతాలు

### వేదపండితులకు పట్టు వస్త్రాల సమర్పణ సన్మానం

**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణ పేశ్వరాలయం కోటగుళ్ళు లో కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా మాస శివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ వ్రత కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవ త్సరం కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్ర మంలో భాగంగా వేద పండితులు శ్రీ దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు ఆధ్వ ర్యంలో సత్యనారాయణ వ్రతం నిర్వహిం చారు. పూజా కార్యక్రమాల అనంతరం కోట గుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి నాగ రాజు కొలనుపాక భద్రం లకు పట్టు వస్త్రలను బహుకరించి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**ప్రజాపక్షం, తొర్రూరు :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నర్సయ్య అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో మండలంలోని మాటేడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రూ.54వేలతో మూడు నెలలకు సరిపడా అల్పాహారాన్ని అందించేందుకు సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామన ర్సయ్య మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు మూడు నెలలు ముందుగా స్టడీ అవర్ ప్రారం భమవుతున్న సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు విద్యార్థులు పాఠశాలలకు రావ డంతో ఇంటి దగ్గర తల్లిదండ్రులు అల్పాహారం అందించలేకపోతున్న కారణంగా ఉదయం అల్పాహారం అందించాలని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ఉపా ధ్యాయులు డాక్టర్ రామనర్సయ్యను శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ రవీందర్‌రెడ్డి, క్లబ్ ట్రెజ రర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్ర టరీ బోనగిరి శంకర్, పాఠశాల హెచ్ఎం కె.ప్రభాకర్, ఉపాధ్యాయులు డి.శ్రీధర్‌రెడ్డి, ఎల్లాగౌడ్, ప్రేమలత, రాజు, రవి, గ్రామస్తులు నర్సింహారెడ్డి, జనార్ధన్, పినాకపాణి, తదిత రులు పాల్గొన్నారు.

# సహకార సంఘంతోనే రైతులకు మేలు

### నర్సాపూర్ శాసనసభ్యులు సునీతా లక్ష్మా రెడ్డి

**ప్రజాపక్షం/కొల్చారం :** ఆయిల్ పామ్ సాగుతో రైతు లకు మూడు దశాబ్దాల వరకు స్థిరమైన ఆదాయం వస్తుందని నర్సాపూర్ శాసనసభ్యులు వి సునీతా లక్ష్మా రెడ్డి స్పష్టం చేశారు. సహకార సంఘాల వారోత్సవా లను పురస్కరించుకొని మంగళవారం డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అధ్యక్షతన రంగంపేట్ సొసైటీ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు వల్ల తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం సబ్సిడీలు, డ్రిప్ పరికరాలు, మరియు మొక్కల కొనుగోలుకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మార్కెటింగ్, కోతుల బెడద వంటి సమస్యలు తక్కువగా ఉంటాయి మరియు అంతర పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. సరైన యాజ మాన్య పద్ధతులు పాటిస్తే, 30 సంవత్సరాల వరకు నిరంతర ఆదాయం వస్తుందన్నారు. ఎకరానికి 10 నుండి 12టన్నుల వరకు దిగుబడి సాధించవచ్చని తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను పొందొచ్చ న్నారు. డీసీవో కరుణాకర్, జిల్లా వ్యవసాయధికారి దేవ్ కుమార్, ఆర్టికల్చర్ జిల్లా అధికారులు సంతోష్, ప్రతాప్ సింగ్, ఏఓ శ్వేత, సిఈఓ నవీన్, డైరెక్టర్ లు ప్రవీణ్ రెడ్డి, మల్లేశం, రాజు, మాజీ ఎంపీపీ కాశీనాథ్, మండల పార్టీ అధ్యక్షులు రామాగౌడ్, యువత అధ్యక్షులు సంతోష్‌రావు, చిట్యాల యాదయ్య పాల్గొన్నారు.

# నేడు భూపాలపల్లి జిల్లాలో సిపిఐ ప్రచార జాతా

### సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా నేడు జిల్లాలో జరిగే ప్రచార జాతాను విజయ వంతం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ప్రచార జాత సందర్భంగా జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాట్లను పరిశీలించి, డోర్ టు డోర్ క్యాంపస్ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర సిపిఐ కమ్యూనిస్టు పార్టీదని కొనియాడారు. 100 సంవ త్సరాలు ముగింపు సందర్భంగా సిపిఐ రాష్ట్ర బస్సు జాతకు నాయకత్వం సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, సిపిఐ రాష్ట్ర నాయకులు మారూపాక అనిల్, మణికంఠ రెడ్డి లతో పాటు ప్రజానా ట్యమండలి రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని తెలి పారు. ముందుగా రేగొండ మండలం లో 4:30 గంట లకు బస్సు జాతా చేరుకుంటుందని అక్కడి నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి 5:30 గంటల వరకు చేరుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ, అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు, కార్య కర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బస్సు జాతా సందర్భంగా స్థానిక మంజూరు నగర్ లో బస్ జాతా ప్రతినిధులను బైకు ర్యాలీతో అంబేద్కర్ సెంటర్ వరకు పెద్ద ఎత్తున స్వాగతం పలకడం జరుగుతుందని తెలిపారు.

అంబేద్కర్ సెంటర్లో నాయకుల ప్రసంగం ఉంటుందని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సతీష్, జోసఫ్, ఏఐ టీయూసీ, సిపిఐ నాయకులు పోశం, పొన్నగంటి లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలి

### ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**ప్రజాపక్షం/తొర్రూరు :** పట్టణ కేంద్రంలో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన నిరుపేద లకు వెంటనే పంపిణీ చేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు. మంగళ వారం డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని చేప డుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు సంఘీభా వంగా మాల మహానాడు జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయ కత్వం హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి.యాకూబ్ అధ్య క్షతన జరిగిన సమావేశంలో జాతీయ మాల మహా నాడు కార్యదర్శి అశోద భాస్కర్, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు చిట్టి మల్ల మహేష్‌లు మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏడు నెలలుగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక దశల వారిగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమాలను అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హు లైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు దొనుక దర్గయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి.అమీర్, సీపీఎం పార్టీ సభ్యులు దొమ్మటి సోమయ్య, కొమ్మనబోయిన పుష్ప, మాల మహానాడు నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎనమాల రాకేశ్, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, మండల అధ్య క్షులు అనపర్తి నగేశ్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, సీనియర్ నాయకులు ఎనమాల అంజయ్య, ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, డబుల్ బెడ్రూం ఇండ్ల పోరాట కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలకు హరిపిరాల విద్యార్థులు



**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని హరిపిరాల హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు, డ్రాయింగ్ టీచర్ నిమ్మల రవిలు తెలి పారు. మంగళవారం వారు మాట్లా డుతూ ఎన్జీపీసీ హైదరాబాద్ వారు ఇటీ వల నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు భార్గవచారి, తేజస్‌లు వేసిన పేయిం టింగ్స్ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో సంబంధిత విద్యా ర్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల ఎంపికకు కృషి చేసిన డ్రాయింగ్ మాస్టర్ నిమ్మల రవిని, ఎంపికైనా విద్యార్థులను పాఠశాల ఉపాధ్యా యులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు సుధాకరాచారి, మధుకర్‌రెడ్డి, సంపత్, రాజేశ్వర్, శంకర్, మహేందర్, రాజు, కోటేశ్వ ర్‌రావు, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ బూటకపు హత్యలే

### సిపిఐ సీనియర్ నాయకులు చాడ వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** కేంద్రంలోని బిజెపి, నరేంద్ర మోదీ ప్రభుత్వం మావోయిస్టులపై బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నదని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తీవ్రంగా విమర్శించారు. సిపిఐ బస్సు జాతా ముల్కనూర్ కు చేరు కున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ "ఇంతకు ముందు కనబడితే కాల్చివేత అన్న సామెత ఉండేదని,అయితే ఇప్పుడు 'సరెండర్ కావాలి లేకపోతే చంపేస్తాం, ఎన్‌కౌంటర్ చేస్తాం' అన్న విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోంది" అని ఆరోపిం చారు.ఇటీవల పద్ధతో పాటు మరికొందరు మరణించిన ఘటన కూడా ముమ్మాటికీ బూటకపు ఎన్‌కౌంటర్ అని ఆయన పేర్కొ న్నారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడి కాపాడేది ఎర్రజెండా పార్టీలు మాత్రమేనని, ఈ ఎన్‌కౌంటర్లపై ప్రభుత్వం వెంటనే విచా రణ ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. మావోయిస్టులు పేద, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్నారని చెప్పిన ఆయన, బీజేపీ,ఎన్డీఏ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే ఆధునిక టెక్నాలజీని సమర్థవంతంగా వాడుకోవడం అవసరమని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో మావోయిస్టులు ప్రజల జీవన స్రవంతిలోకి వచ్చి ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## జల్ సంచాయ్ జన్ భాగీదారీ కార్యక్రమంలో జిల్లాకి ద్వితీయ స్థానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లాలో జల సంరక్షణ కార్యక్రమా లను విజయవంతంగా అమలుచేసినందుకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ సంచాయ్ జన్ భాగీధారీ కార్యక్ర మంలో సౌత్ జోన్‌లో జిల్లాకి ద్వితీయ స్థానం సాధించింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతోపాటు రూ.1కోటి నగదు ప్రోత్సాహకాన్ని కేంద్రం ప్రకటించింది. కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ 2025 సెప్టెంబర్ 26న ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. మంగళ వారం న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రిత్వశాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పురస్కారం అందుకు న్నారు. జిల్లాకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు పట్ల అధికా రులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా పనిచేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, బెన్షాలోమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నశాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షి కోత్సవం పురస్కరించుకుని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి కె కోదండరాములు, జిల్లా అధికారులు, ఐడీఓసీ, కలెక్టరేట్ కార్యా లయ, అన్ని ఆఫీసుల సిబ్బంది పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** అసెంబ్లీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న అన్నారు. మంగళవారం మండలంలోని ఈరవెన్ను గ్రామంలో హమాలీ వర్కర్ యూనియన్ రాష్ట్ర మహాసభల కర పత్రం ఆవిష్కరించారు. హమాలీల సమస్యలపై ఈనెల 27న జన గామలో ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు నిర్వ హిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు మదార్, భాస్కర్, ఇస్తారి, మహేందర్, రమేష్, సుధాకర్, సాయి, అనిల్, నాగయ్య, సునీల్, అరుణ్, కొమురయ్య, పాల్గొన్నారు.



## పాడి పశువుల వైద్య శిబిరం

### డిఎహెచ్ఒ డాక్టర్ ఆదిత్య వర్మ

**ప్రజాపక్షం/గుమ్మడిదల :** పాడి పశువుల గర్బ కోశ వ్యాధుల నివారణ సాధారణ పరీక్షలతో పాటు నట్టల మందు పిడుదల మందు చూడి గాలి కుంటి వ్యాదుల నివారణకు ఉచిత వైద్య చికిత్స శిభిరం నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ న్యూల్యాండ్ సంస్థ ద్వారా మంగళవారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిదిలోని దోమడుగు, పోచమ్మ, దేవాలయం వరిసర ప్రాంతంలో ఉన్నటువంటి పశువులకు పశు వ్యాధుల చికిత్సను నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లాపశు వైద్యాధికారి టీ ఆదిత్య వర్మ మాట్లాడుతూ నోరులేని మూగజీవాలకు వ్యాదుల నివారణ కోసం న్యూల్యాండ్ పరశ్రమ యాజమాన్యం సహకారంతో పశువులకు వ్యాదులనిరోదక టీకాలతో పాటు పలు వ్యాదులకు వైద్యం చేశారు. ఇట్టి ఉచిత వైద్య శిభిరాన్ని పశువుల యజమానులు సద్వినియోగం చేసుకొని పశువులనిటికి చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండ డివార్మిన్ చేయడం ద్వారా పశువులన్నిటికి చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా డివార్మన్ చేయడం ద్వారా పశువుల ఆరోగ్యం పాల ఉత్పాదకత, పెరుగుతుందని వివరించారు. పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి పశు సంరక్షణ రైతులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారన్నారు. ప్రస్తుతం రైతులకు పచ్చి మేత విత్తనాలను అందజేశారు. కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారిని డాక్టర్ అరుణ డాక్టర్ ఐ చైతన్య ఓఎస్ అశోక్, ఓఎస్ ప్రియా, సిబ్బంది వీరేశం, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిభిరం

**ప్రజాపక్షం/హత్నూర :** హత్నూర మండలంలోని నవాబ్ పేట గ్రామంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల పశు వైద్య అదికారి డాక్టర్ సంద్యారాణి తెలిపారు. వైద్య శిబిరంలో భాగంగా 40 పశువులకు గర్బ కోశవ్యాదులకు చికిత్స లు చేశామన్నారు. అదేవిధంగా 935 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు, 65 దూడలకునట్టల నివారణ మందులు 87 పశువులకు చర్మసంబందిత వ్యాదులకు చికిత్స చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్బంగా డాక్టర్ సంద్యారాణి హేమలతలు మాట్లాడుతూ చలికాలంలో ఈగలు ,దోమలు, పశువుల కొట్టాలు దగ్గర పెరగకుండా చూడాలని సూచించారు. అదే విదంగా కొట్టాల దగ్గర దోమలు రాకుండావేప ఆకులతో పొగ పెట్టాలన్నారు. ఇలా చేయడం వల్ల దొమల నుండి, వచ్చేవ వ్యాధులనునివారింవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రాజు మల్లయ్య, సంజీవరెడ్డి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ దోహదం

### మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్

**ప్రజాపక్షం/కొల్చారం :** నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్ ర్దోహదం చేస్తుందని మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ అన్నారు. మంగళవారం ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డిఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో మెదక్ సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది రంగంపేటలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి పోలీసు సిబ్బంది, అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన ధృవ పత్రాలు లేని వాహనాలను గ్రామ పంచాయతీ వద్దకు తీసుకువచ్చి వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గ్రామస్తుల ఉద్దేశించి మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడారు. గ్రామాల్లో సురక్షితమైన భద్రతను కల్పించడం కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్టివిటీ కార్యక్రమంలో భాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనాలను తనిఖీ చేయడంతో పాటు ఎలాంటి ఆధారాలు లేకుండా గ్రామంలో ఉన్న నూతన వ్యక్తుల సమాచారాన్ని సేకరించడం, గ్రామస్తులకు పోలీసు ఆధ్వర్యంలో అందుతున్న సేవలను వివరించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం, సైబర్ క్రైమ్ వల్ల ప్రజలు మోసపోతున్న విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించి ఎవరు సైబర్ క్రైమ్ బారిన పడి మోసపోకుండా చేపడుతున్నట్లు తెలిపారు. మెదక్ రూరల్ సీఐ జార్జ్, అల్లాదుర్గం సీఐ రేణుక, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్, పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, వివిధ మండలాలకు చెందిన ఎస్సైలు, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

## తొర్రూరు ఆర్డీఓ కార్యాలయం జప్తుకు ఆదేశం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**ప్రజాపక్షం/తొర్రూరు :** దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన ముగ్గురు రైతులు 2000 సంవత్సరంలో తమ వ్యవసాయ భూమిలో నుంచి ఎస్సారెస్పీ కెనాల్ కాల్వ వెళ్లినందున తీవ్ర నష్టపోయామని గతంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన నష్టపరిహారం సరిపోవడం లేదని ఆర్డీఓని పలుమార్లు కలిసినా పట్టించుకోకపోవడంతో జిల్లా కోర్టును ఆశ్రయించామని ముగ్గురు రైతులు సాదు ధర్మారెడ్డి, కొరిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొరిపెల్లి వెంకన్న తెలిపారు. 2024 సంవత్సరంలో దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన ముగ్గురు రైతులకు సరిపోయే నష్టపరిహారాన్ని ఇవ్వాలని ఆర్డీఓకు మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీఓ నుంచి ఎలాంటి నష్టపరిహారం రైతులకు అందకపోవడంతో జిల్లా కోర్టు ఆదేశాలను పట్టించుకోకపోవడంతో ఆర్డీఓ కార్యాలయం జప్తుకు ఆదేశాలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్ వాహనంలో ఆర్డీఓ కార్యాలయంలోని బీరువాలు, కంప్యూటర్స్, కుర్చీలు, వివిధ సామాగ్రిని అడ్వకేట్‌లతో కలిసి తీసుకెళ్లారు.

## వినూత్నంగా ఆలోచిస్తూ ..పోటీల్లో నిలిచి విజేతలు కావాలి

### ఆర్టీఎ సభ్యుడు డాక్టర్ సూర్యవర్మ

**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని మంగళవారం విద్యార్థులకు క్విజ్, సుడోకో పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్,సుడోకో పోటీలను జిల్లా ఆర్‌టిఎ సభ్యులు డాక్టర్ సూర్యవర్మ ప్రారంభించారు. ఈసందర్భంగా సూర్యవర్మ మాట్లాడుతూ విద్యార్థులు, వినూత్నంగా ఆలోచిస్తూ. పోటీల్లో నిలిచి విజేతలు కావాలన్నారు.

విద్యార్థులు సృజనాత్మకతను పెంపోదించుకోవటానికి ఈ పోటీలు దోహదపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో వంద మంది వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాలుపంచుకున్నారు. గ్రంథ పాలకులు కె.రాజు, దాసరి రాజు, ముజాఫర్, మల్లయ్య, సాయికుమార్, హరి, ఉపాధ్యాయులు శ్రీలత, శరణ్య, శాంతిప్రియ, అజయ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణాపై అవగాహన

### నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమం

**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** నాషాముక్త్ భారత్ అభియాన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్బంగా మంగళ వారం నాడు మహిళా శిశు వికాలంగుల ,వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ఆద్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం ,అక్రమ ఆధ్వర్యంలో రవాణా పై జెఎన్‌టీసీ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులకు అవగహాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయంలో సంగారెడ్డి జిల్లాలో మాదక ద్రవ్యాల మహిళా శిశు సంక్షేమ అక్రమ రవాణా ను అరికటేటందుకు ,మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని విద్యాసంస్థలు ,విశ్వవిద్యాలయాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఏదేని ఆసాంఘీక కార్యకలపాలై జిల్లా యంత్రాంగానికి తెలియజర్చాలని కోరారు. సంగారెడ్డి జిల్లా ను మాదక ద్రవ్య రహిత జిల్లాయే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత మాదకద్రవ్యాలకుదూరంగా ఉండాలని మాదకద్రవ్యాలపై విద్యార్థులకుఅవగాహన కల్పించుటకై వివిధ శాఖల సమన్వయముతో తెలంగాణ ప్రభుత్వము మిషన్ పరివర్తన కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు గా తెలియజేసారు.

విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో యందు ఎక్సైజ్ సీఐ జోగిపేట సాగర్‌రెడ్డి, జెఎన్‌టీయు యూనివర్సిటీ ప్రొఫెసర్ విశ్వనాథ్, రాజు దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, నషాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా, నహిల్తపీల్డ్ రెస్పాన్స్ అదికారి సతీష్, మహిళా శిశు, దివ్యాంగుల ,వయోవృద్దుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## జిల్లాలో మహిళల రక్షణకు షీ-టీం భరోసా

### -జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**ప్రజాఫక్షం / సంగారెడ్డి :** జిల్లాలో మహిళల రక్షణకు షీటీం భరోసా అని మహిళల బాలికల భద్రత జిల్లా పోలీసుల మొదటి ప్రాధాన్యత అని మౌనాన్ని వీడి నిర్బయంగా పిర్యాదు చేయాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మహిళల భద్రతకు కట్టుబడి ఉన్నామని, మహిళలకు ,బాలికలు ఎదుర్కొంటున్న వివిద రకాల లైగింక వేదింపులు ఈవ్ టీసింగ్ వంటి సమస్యల నుండి విముక్తి కల్పించడానికి జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ల వారీగా షీటీం బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బృందాలు సబ్ డివిజన్ పోలీసు అధికారి పర్యాయవేక్షణలో ఉంటాయని అన్నారు. షీటీం బృందాలు వివిద కళాశాలలు ,బస్ స్టాండ్ ,రైల్వే స్టేషన్స్ వంటి జనాలు రద్దీగా ఉండే ప్రాంతాను హాట్ స్పాట్లు ఎంచుకొని నిరంతరం నిఘా వేస్తూ ఆకతాయిలకు చెక్ పెట్టడం జరుగుతుందన్నారు. మహిళలు ,బాలికలు, మౌనాన్ని వీడి నిర్బయంగా పిర్యాదు చేసినప్పుడే మీ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. మహిళలకు ఏలాంటి వేదింపులకు గురైన వెంటనే జిల్లా షీటీం నెంబర్ 8712656772 కు కాల్ ద్వార ,వాట్సయాప్ ద్వారా సమాచారం అందించాలని ఫిర్యాది వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం షీటీం బృందాలు చేపట్టిన కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాలు 303,హాట్ స్పాట్ విజిట్ , 3612, పిర్యాదలు 39, ఎఫ్ ఐ ఆర్ 2,కౌన్సిలింగ్ 7లు నిర్వహించారు

## మంజీరా నదిలో గల్లంతైన మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/కొల్చారం :** మంజీరా నదిలో యువకుడి మృతదేహం లభ్యం అయినట్లు ఎస్సై అహ్మద్ మోయునుద్దీన్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి శివారులో గల కురువ గడ్డ మంజీరా నది నందు తేదీ 16.11.2025 నాడు మృతుడు ఉప్పల మర్తి కోటేశ్వరరావు తండ్రి అంకమ్మరావు వయసు 27 సంవత్సరాలు కులం చాకలి వృత్తి టైల్స్ వర్క్ గ్రామం పలుదేవర్లపాడు ముప్పల మండలం జిల్లా పల్నాడు ఆంధ్ర ప్రదేశ్ ప్రస్తుత నివాసము రహమత్ నగర్ యూసుఫ్ గూడా హైదరాబాద్ అను వ్యక్తి మరియు అతని స్నేహితులతో కలిసి తేదీ 16.11.2025 సాయంత్రం అందాజా 4:30 గంటల సమయంలో మంజీర నదిలో స్నానం చేయుచుండగా ప్రమాదవశత్తు నీటిలో పడి మునిగిపోయినాడు ఆ రోజు నుండి ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేయగా మృతుడి శవం లభించలేదు మంగళవారం ఉదయం అందాజా 11 గంట సమయంలో ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేయగా మృతుడి శవం లభించింది. కొల్చారం ఎస్ఐ అహ్మద్ మోయునుద్దీన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని , మత్తుకు అలవాటు పడితే జీవితమే చిత్రమవుతుందని తహశీల్దార్ కమలాద్రి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజలు అన్నారు. నశముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాదవద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని పోలీసు సిబ్బంది, విద్యార్థులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. కొకైన్, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. దేశభవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, మత్తు ఊబిలో చొక్కుకొని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. అంతకుముందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వసుమతి, సంతోష, కళాశాల అద్యాపకులు యాదగిరి, గంగాధర్, నాగమణి, పేనిల్, వేణు, సైదులు, బాబు, ప్రభాకర్, కమలాకర్, శంకర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.4లక్షల ఎన్ఒసి అందజేత

**ప్రజాఫక్షం /కొండాపూర్ :** మండల పరిధిలోన గొల్లపల్లి గ్రామానికి చెందిన మొరం పల్లి వెంకటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాద పడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్నాడు చికిత్స నిమత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రూ. 4 లక్షల ఎన్ఓసి మంజూరు కాగా ఈయొక్క చెక్కును మంగళవారం సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ వెంకటయ్య బార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతా సాయినాథ్ తో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు నాగేష్, ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### జిల్లా అద్యక్షులుగా ఆశన్నగౌడ్

**ప్రజాఫక్షం/కొండాపూర్ :** సంగారెడ్డి జిల్లా కల్లు గీతా కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అద్యక్షునిగా ఆశన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌గౌడ్, ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ సందర్బంగా తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గౌడ సంఘం నాయకులకు సభ్యులకు ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

